


## కామాక్షితాయి సేవలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి అమ్మవార్లను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ దర్శించుకున్నారు. చైర్మెన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, దేవాదాయ సహాయ కమీషనర్ ,కార్యనిర్వహణాధికారి జె వెంకటసుబ్బయ్య ఆలయ సాంప్రదాయం ప్రకారం వారిని స్వాగతించారు.వారి గోత్రనామలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నేడు నిత్య అన్నదాన పథకం ప్రారంభం

**ఆత్మకూరు,మార్చి30ప్రభాతవార్త:**ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం నిత్య అన్నదాన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి తెలిపారు. శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించే ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిలు ప్రారంభిస్తారన్నారు. హాస్పటల్‌కు వచ్చే రోగులందరికీ ఉచితంగా భోజనం అందించాలన్న సదుద్దేశంతో ఈకార్యక్రమాన్ని చేపడుతున్నామని, భవిష్యత్తులో కూడా తమ చారిటబుల్ ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో పాలుపంచుకునేందుకు నియోజకవర్గంలోని ప్రముఖులు తరలి రావాలని ఆయన కోరారు.

# సమన్వయం చేసేవారేరీ?

### ఎవరికి వారే యమునాతీరే..
### ఉదయగిరి రాజకీయం రచ్చరచ్చ
### ఇరుపార్టీల్లో కుమ్ములాటలు
### కొండాపురంలో రెండు టీడీపీ కార్యాలయాలు?
### టికెట్ల కోసం పోటీపడుతున్న నేతలు



**నెల్లూరు, మార్చి30, ప్రభాతవార్త** జిల్లాలోనే ఉదయగిరి అతిపెద్ద నియోజకవర్గం. అధికార, విపక్ష పార్టీలో నేతల మధ్య కుమ్ములాటలు మొదలయ్యాయి. దీంతో రెండు ప్రధాన పక్షాలు అంతర్గత పోరుతో విలవిలాడుతున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అతిపెద్ద నియోజకవర్గమైన ఉదయగిరి రాజకీయంలో ఎన్నడూలేనంతగా ఆయా పార్టీల్లో విభేదాలు పొడచూపాయి. దేశ అత్యున్నత పదవి అలంకరించిన వెంకయ్యానాయుడు లాంటి వ్యక్తి ఉదయగిరి నుంచే రాజకీయప్రస్తానం మొదలవ్వడం గమనార్హం. మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాదాల జానకిరామ్ తదితర హేమాహేమీలు ఈ ప్రాంతం నుంచి గతంలో ఎన్నికయ్యారు. జిల్లాలో అత్యంత వెనుకబడి, మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో పున:విభజనలో పలు మండలాలు విలీనమయ్యాయి. ప్రస్తుతం 8 మండలాలతో ఈ నియోజకవర్గం ఏర్పడిఉంది. ఎంతో ఉద్దండులని గెలిపించిన ఈ ప్రాంత ప్రజానీకం ఇప్పటి రాజకీయాలు చూసి ముక్కున వేలువేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నట్టుగానే ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు. నాలుగేళ్ల ప్రతిపక్షంలో ఉన్నా నేతల మధ్య అనైఖ్యత తీవ్రస్థాయికి తీసుకువచ్చింది. దీంతో నేతలు ఎవరికి వారు యమునాతీరుగా వ్యవహరిస్తుంటే కార్యకర్తలు ఎవరి దోవ వారు చూసుకుంటున్నారు. వీరికి పోటీగా అధికార పార్టీ అయిన వైసిపిలో కూడా ఇటువంటి పరిస్థితే మరో 10నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళప్రధాన పార్టీల్లో ఏర్పడిన ముఠాకుమ్ములాటలు ఎటువైపు మల్లుతాయో ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన వక్తం చేస్తున్నారు. టిడిపిలో అయితే గ్రామస్థాయి నుంచి నాలుగు వర్గాలు ఏర్పడ్డాయి. వారిని సరిదిద్దడంలో ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యుడు బొల్లినేని రామారావు పట్టించుకోవడంలేదనే భావన ఆ పార్టీ నేతల్లో బలంగా ఏర్పడింది. ఆయనకు పోటీగా మండలస్థాయి నేతలు వేరుకుంపటి పెట్టుకున్నారు. .రెండు రోజుల క్రితం మండలకేంద్రమైన కొండాపురంలో ఒకే పార్టీ రెండు శిభిరాలను ఏర్పాటుకు నాంధి పలికింది. ఇన్‌చార్జి రామారావు వర్గం ఒక పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే ఆయన వర్గీయులకు పోటీగా వ్యతిరేక వర్గం మరో కార్యాలయాన్ని పక్కపక్కనే ఏర్పాటుచేయడంతో వీరి ముఠాకుమ్ములాట బహిర్గతమైంది. 8మండలాల్లో తెలుగుదేశం క్యాడర్‌లో నైరాశ్యం నెలకొంది. మరోవైపు కొత్త నేతలు కూడా టిడిపి నుంచి పోటీ చేయడానికి ఉవ్విలూరుతున్నారు. దీంతో నేతల్లో తారాస్థాయి విభేదాలకు బీజం పడ్డాయి. ఇక వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ఆ పార్టీ తప్పించడంతో ఆయన రెబల్‌గా వ్యవహరిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని ఓడిస్తానని శపథం చేశారు. ఆయన వర్గాన్ని తయారు చేసి ఢీ కొట్టడానికి సిద్ధపడ్డారు. నిన్నా మొన్నటిదాకా చంద్రశేఖర్‌రెడ్డిని వ్యతిరేకిస్తూ వచ్చిన వైసిపిలోని కొందరు నేతలు ఇప్పుడు బహిరంగంగా చంద్రశేఖర్‌రెడ్డిపై తిరుగుబాటు ఎగరవేసి కయ్యానికి కాలు దువ్వుతున్నారు.

**మనోధైర్యం కోల్పోతున్న టిడిపి కార్యకర్తలు:**
1983 నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో మూడు దఫాలు మాత్రమే పార్టీ జెండా ఎగరవేయగలిగారు. మిగిలిన రోజుల్లో అప్పట్లో బిజెపి ఒకసారి, 1985 నుంచి కాంగ్రెస్ నాలుగు దఫాలు, రెండు దఫాలు వైసిపి అభ్యర్థులు గెలిచారు. అయినా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశానికి పట్టు ఉంది. 94,99 సార్వత్రిక ఎన్నికల్లో దుత్తలూరికి చెందిన కంభం విజయరామిరెడ్డి రెండు దఫాలు టిడిపి తరుపున గెలుపొందారు. 2004,2009లో ఆయన ఓటమి చవిచూశారు. మధ్యంతర ఎన్నికల్లో కొత్తగా బొల్లినేని రామారావు టిడిపిలోకి వచ్చి ఓటమి పాలైనా 2014 ఎన్నికల్లో గెలుపొందారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు పైస్థాయి నేతలతోనే మాటామంతి ఉండేది. ద్వితియ శ్రేణి నేతలను, కార్యకర్తలను పెద్దగా పట్టించుకోలేదనే అభిప్రాయం ఏర్పడింది. 2014లో అత్తెసురు మెజారిటీతో గెలుపొందడం జరిగింది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీని బలోపేతం చేయలేకపోయాడనే భావన ఏర్పడటంతో 2019ఎన్నికల్లో ఆయన టికెట్టు నిరాకరించడానికి ప్రతిష్ఠంబన నెలకొంది. చివరి గడియల్లో ఆయన అభ్యర్థిత్వన్ని ఖరారు చేశారు. ఆయన వ్యవహారశైలితో విసుగుచెందిన చాలామంది ఆ పాటికే పార్టీని విడిచారు. ఉన్న కొద్దిమందిలో ఇప్పుడు కలతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రతి గ్రామంలో ఇన్‌చార్జిగా ఉన్న బొల్లినేనితో మండల, గ్రామస్థాయినేతలు ఢీ కొట్టారు. వేరు కుంపట్లు పెట్టుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు టికెట్టు ఇవ్వదంటూ నారా లోకేష్‌తో పాటు పలు దఫాలు చంద్రబాబుకు విన్నవించారు. ఈ పరిస్థితుల్లో ఆ నియోజకవర్గానికి చెందిన ఒక రెడ్డి సామాజిక నేత గత జనవరిలో చంద్రబాబు, లోకేష్‌తో సమావేశమైనా ఇప్పటివరకు క్లారిటీ ఇవ్వలేదు.పైగా ఎన్ఆర్ఐ ఒకరు నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి ఉవ్విలూరుతున్నారు. కాకర్ల సురేష్ ఈ పాటికే తన ట్రస్ట్ ద్వారా ప్రజల్లో తిరుగుతూ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేందుకు తనవంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు.ఈ పరిస్థితుల్లో కొండాపురం నేతలు పోటాపోటీగా రెండు పార్టీ కార్యాలయాలు ఏర్పాటుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయబావుటా ఎగరవేసి కార్యకర్తల్లో ఆనందం ఉంటే ఇక్కడ టిడిపి నేతల వేరుకుంపట్లతో కార్యకర్తల్లో నిరుత్సాహం నెలకొంది. జిల్లా పార్టీ నేతలు కానీ,పరిశీలకులు,అదిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించేందుకు పూనుకోకపోవడం వారిలో ఏర్పడిన అశ్రద్దేనని కార్యకర్తలు వాపోతున్నారు.

**వైసిపిలో దోబూచులాట:**
వైసిపి అదిష్టానం నియోజకవర్గ నేతలతో దోబూచులాడుతోంది. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని బహిష్కరించిన ఆయనతో సమానమైన వ్యక్తిని ఇన్‌చార్జిగా నియమించడంలో అదిష్టానం కాలయాపన చేస్తోంది. మేకపాటిపై కూడా వైసిపి క్యాడర్‌లో అసంతృప్తి ఏర్పడిఉంది. ఆయనకు గ్రామ మండలస్థాయి నేతలకు విభేదాలు ఏర్పడ్డాయి. దీంతో అదిష్టానం ఆత్మకూరుకు చెందిన ధనుంజయరెడ్డిని సమన్వయకర్తగా నియమించారు. మరోవైపు ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న మరో ధనుంజయరెడ్డి కూడా ఇక్కడి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారు. దీంతో చిర్రెత్తిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అదిష్టానంతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధపడ్డారు. ఏడాది నుంచే ఆయనను అదిష్టానం పక్కన పెట్టిందనే ప్రచారం ఆయన వ్యతిరేకతలు చేశారు. మేకపాటికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వమని అదిష్టాన పెద్దలు కొందరు స్పష్టం చేశారని ప్రచారం సాగడం, తనకు పోటీగా సమన్వయ కర్తను నియమించడం అవమానంగా భావించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి వైసిపితో విభేదించారు. ఈలోగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశానికి సహకరించారనే నెపంలో చంద్రశేఖర్‌రెడ్డిపై వేటు వేశారు.
ఈ స్థితిలో వరికుంటపాడుకు చెందిన పారిశ్రామిక వేత్త వెంకట రమణారెడ్డి పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుని సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసినట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ఒంటేరు వేణుగోపాల్‌రెడ్డి, నియోజకవర్గానికి చెందిన చిరంజీవి రెడ్డి,పలువురు పోటీ చేయడానికి ముందుకు వచ్చారు.వీరు కాకుండా ఒకరిద్దరు పేర్లను అదిష్టానం పరిశీలిస్తోంది. అయితే వైసిపి తరుపున పోటీ చేసే అభ్యర్థికి ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి వర్గీయులు ఎంతోకొంత నష్టం చేకూరుస్తారని అదిష్టానం ఆలోచనలో పడటంతో ఇన్‌చార్జిని నియమించేందుకు కొంత సమయం





నెల్లూరు నగరంలోని శబరి శ్రీరామక్షేత్రంలో శ్రీరామనవమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయప్రాంగణంలో కల్యాణమహోత్సవం అంగరంగవైభవంగా వేడుకగా జరిగింది. స్వామివారి కల్యాణానికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దంపతులు, కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు దంపతులు పట్టువస్త్రాలు అందజేశారు.





## సమస్యలకు సత్వర పరిష్కారం: ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**చేజర్ల ,మార్చి30ప్రభాతవార్త:** గ్రామాల్లోని సమస్యలన్నింటికి సత్వర పరిష్కార మార్గం చూపేందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు .మండలంలోని ఆదూరుపల్లిలో 2వరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గిరిజన కాలనీ నుంచి కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం నుంచి ఆకుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరిస్తూ ఒక బుక్‌లెట్‌ను అందజేశారు. ఇందుకు సంబంధించిన నగదు మీకు వచ్చిందా రాలేదా అన్న విషయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నా రన్నారు. ఆదూరుపల్లి ఎస్టీ కాలనీలో సిమెంటు రోడ్లు, విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలన్నింటిని సత్వర పరిష్కార మార్గం చూపుతామన్నారు. ముఖ్యమంత్రి సూచనమేరకు అన్ని గ్రామాల్లోను ప్రతి గడపకు వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ముఖ్యమంత్రి పాలనపై ప్రజల అభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు . గ్రామంలో పందుల బెడద ఎక్కువగా ఉందని వెంటనే పందులు లేకుండా చూడాలని మరికొందరు ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గడపగడపకు వెళ్ళిన ఎమ్మెల్యేకు ప్రజలకు సాదరంగా స్వాగతం పలుకుతున్నారు. అందరిని ఆప్యాయంగా పలుకరించడం ప్రత్యేకతను చాటుకుంది. పొదుపు మహిళలకు వైఎస్ఆర్ ఆసరా మంజూరైందని వారు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఒక గ్రూపు మినహా అన్ని గ్రూపులకు వైఎస్ఆర్ ఆసరా నగదు జమ అయ్యిందని , ఆ ఒక్క గ్రూపుకు కూడా ఆసరా నిధులు మంజూరయ్యేలా చూడాలని కోరడంతో సమస్య పరిష్కారానికి చొరవచూపుతామన్నారు. ఎస్టీ కాలనీలో కరిముల్లా అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో వారిని పరామర్శించారు. తనకు సదరన్ సర్టిఫికేట్ మంజూరు చేయించాలని కరిముల్లా కోరడంతో అక్కడినుండే జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి సదరన్ సర్టిఫికేట్‌ను ఇవ్వాలని కోరారు. ముస్లిం సోదరులు బషీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులందరూ అక్కడకు చేరి ఎమ్మెల్యేతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు . ఈకార్యక్రమంలో అందిన అర్జీలన్నింటికి సత్వర పరిష్కార మార్గం చూపేందుకు కృషి చేస్తానని అధికారులు సహకరించి వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవచూపాలన్నారు .ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారథి, ఆదూరుపల్లి సర్పంచ్ చేవూరు నారాయణమ్మ , వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి , మండల ఉపాధ్యక్షుడు వేలూరు తిరుపతినాయుడు, వైసిపి జిల్లా కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కొమ్మి సిద్ధులనాయుడు, పిఎసిఎస్ చైర్మెన్ బూదళ్ళ వీరరాఘవరెడ్డి , వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు, వైసిపి నాయకులు మోదేపల్లి పెంచలనాయుడు, బోయిళ్ళ మాలకొండారెడ్డి ,ఉగ్గుమూడి రఘురామిరెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తేళ్ళ శేఖర్‌రెడ్డి, మదమంచి వెంకటరత్నం చౌదరి , పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు , ఎంపిడిఒ ఎన్.విజయలలిత, డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్‌కుమార్, ఎపిఎం సుజన, పంచాయతీ కార్యదర్శి అచ్చి ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు ఘన స్వాగతం**
గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో క్రేన్‌తో గజమాలను వేసి ఘనంగా స్వాగతం పలికారు. గురువారం డ్రోన్‌తో మాలను వేసి ప్రత్యేకంగా స్వాగతం పలికారు. కార్యక్రమానికి హాజరైన పలువురు నిన్న క్రేన్, నేడు డ్రోన్‌తో ప్రత్యేకంగా స్వాగతం పలకడంపై చర్చించుకున్నారు.

## తెలుగు సంస్కృతికి నిదర్శనం పోటీలు

**కోవూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో జూనియర్ ఎడ్ల పరుగుపందేలు నిర్వహించడం తెలుగు సంస్కృతికి నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం చిన్న పడుగుపాడులోని నేతాజీ నగర్, లక్ష్మీనారాయణ పురం ప్రాంతంలో గురువారం ఎడ్ల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలన్నారు. ఇటువంటి పోటీలను తరచుగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను కోరారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి పోటీలకు ఏర్పాటు చేయడం వలన సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు గ్రామాల మధ్య అవినాభావ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. మొత్తం ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 30 ఎడ్ల జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పడుగుపాడు గ్రామ సర్పంచ్ సీహెచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ షేక్. అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, నిర్వాహకులు ఉన్నారు.

**రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత మినగల్లు పవన్ ఎడ్లజట్టు**
కోవూరులోని నేతాజీ నగర్‌లో గురువారం శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల బండ్ల పరుగు పందెంలో పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం మినగల్లు గ్రామానికి చెందిన పవన్ ఎడ్ల జట్టు ప్రథమబహుమతి కైవసం చేసుకుంది. రెండో బహుమతి కోవూరుకు చెందిన వి. కిషోర్ ఎడ్ల జట్టు, మూడో బహుమతి గంగపట్నం గ్రామానికి చెందిన జనార్ధన్ ఎడ్లజట్టు, నాలుగు, ఐదుపొట్టేపాలెంకు చెందిన నవీన్ ఎంటర్ ప్రైజెస్ జట్టు కైవసం చేసుకుంది. గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతులిచ్చారు.





**బహుమతి వివరాలు ..**
రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగుపందెం పోటీల్లో మొదటి బహుమతి విజేతకు 15,116 రూపాయలు, అంబటి రమేష్, అంబటి ప్రసాద్‌లు అందజేస్తున్నారు. రెండవ బహుమతి 12,116 రూపాయలు కొండూరు గోవిందమ్మ జ్ఞాపకార్ధం కుమారుడు జగదీష్ , మూడవ బహుమతి 10,116 రూపాయలు డేగా శ్రీనివాసులు జ్ఞాపకార్ధం వారి కుమారుడు నాగరాజు, నాల్గవ బహుమతి 8,116లు చల్లా వెంకట హర్షిత్ , ఐదవ బహుమతి 6,116లు డేగా చింతయ్య జ్ఞాపకార్ధం కుమారుడు వెంకటేశ్వర్లు అందజేశారు.

## షిర్డిసాయిబాబా మందిరంలో విశేష పూజలు



కలువాయి మార్చి 30 ప్రభాతవార్త మండలకేంద్రమైన కలువాయిలో కొలువైవున్న శ్రీ షిర్డిసాయిబాబా మందిరం నందు బుదవారం స్వామి వారికివిశేష పూజలు నిర్వహించారు. గురువారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ప్రతి గురువారం ఉభయకర్తల ఆద్వర్యంలో ప్రతి గురువారం ఉభయకర్తల సహకారంతో నిర్వహించే అన్న ప్రసాద వితరణను నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు పాల్గోని అన్న ప్రసాదం స్వీకరించారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా డాన్‌బోస్కో హైస్కూల్ యాజమాన్యం నిర్వహించారు.ఆలయ వ్యవస్దాపకులు చలమల యల్లారెడ్డి ఆద్వర్యంలో ఈకార్యక్రమాలు నిర్వహించారు.వీరితోపాటు సాయి భక్త బృందం సభ్యులు పాల్గోన్నారు.

## చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు 1నుండి



**వింజమూరు,మార్చి30ప్రభాతవార్త:**వింజమూరులోని సీతారాంతోటలో వేంచేసియున్న సుప్రసిద్ధిగాంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను స్వస్తిశ్రీ చాంద్రమానేనా శోభాకృతు నామ సంవత్సరం చైత్రమాస శుద్ధ ఏకాదశి ఏప్రిల్ 1 శనివారం నుండి 9వ తేదీ ఆదివారం వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు గణపం వెంకట రమణారెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి , కార్యనిర్వాహక అధికారి పి.మల్లిఖార్జునరెడ్డిలు గురువారం తెలిపారు. శనివారం అంకురార్పణ కీర్తిశేషులు ఏల్చూరి పాండురంగమన్నార్ స్వామి కుటుంబీకులు ఉభయకర్తలుగాను , 2వ తేదీ ఆదివారం ధ్వజారోహణం (శేషసాయి), ఉభయకర్తలు సోమిశెట్టి వెంకటశేషారావ్-అరుణ దంపతులు, 3వ తేదీ సోమవారం పొన్నమానుసేవ, వింజమూరు కొత్తూరు ప్రాంతభక్తులు, 4వ తేదీ హనుమంతుసేవ వింజమూరు పాతూరు భక్తబృందం, 5వ తేదీ గరుడసేవ , వింజమూరు భక్తబృందం, 6వ తేదీ కళ్యాణోత్సవానికి ఉభయకర్తలుగా వింజమూరు యర్రబల్లిపాళెం భక్తులు, 7వతేదీ రథోత్సవానికి ఉభ య కర్తలుగా మునగాల వెంకటరత్నంశెట్టి జ్ఞాపకార్థం నాలం వెంకటసురేష్ , చెక్కా గురుసత్యానారాయణ , 8వ తేదీ వసంతోత్సవం ఉభయకర్తలుగా స్వర్గీయ వెలుగోటి నరసమ్మ-తిరుపాలునాయుడు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు , 9వ తేదీ ఆదివారం ఏకాంతసేవ, ఉభయకర్తలుగా వైఆర్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు ఏల్చూరి రంగనాధంశెట్టి, చెన్నైవారు ఉభయకర్తలుగా వ్యవహరిస్తారని ధర్మకర్తలు తెలిపారు. ప్రతి నిత్యం భక్తిపారవశ్యంతోకూడిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో దేదీపమానపై విద్యుద్దీపాలకంరణల నడుమ స్వామివారు వాహనరూడుడై తరుణంలో జరుగనున్న ఉభయాలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయి.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

మర్రిపాడు ,మార్చి30ప్రభాతవార్త:మర్రిపాడు మండలంలో గురువారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామాలయాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు విరివిగా రామాలయాలకు వెళ్ళి శ్రీరామునికి, సీతాదేవికి పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో సీతారామ కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.

## కన్నులపండుగగా సీతారాముల కళ్యాణం



**సంగం మార్చి 30ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కల్యాణం తిలకించేందుకు తరలివచ్చారు. అర్చకులు సీతారాముల కళ్యాణం యొక్క విశిష్టత గురించి వివరించారు. అభయాంజనేయస్వామి భక్తులతో కిటకిటలాడింది.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



బిట్రగుంట,మార్చి30,ప్రభాతవార్తఃబోగోలు మండలం తిప్ప జాతీయరహదారిపై ఎం.పి.డి.ఒ కార్యాలయం ఎదురుగ కాణిపాకంనుండి,ఒంగోలుకు వెళుతున్న కారుకు తృటిలో ప్రమాదం తప్పింది.కారు డివైడర్‌ను ఢీకొనగ వెంటనే హైవేమొబైల్ చేరుకొని స్వల్పంగ గాయపడిన వారిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. దీనిపై బిట్రగుంట పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఇన్‌చార్జ్ ఎస్.ఐ నాగలక్ష్మి తెలిపారు.కాగా ఇదే డివైడర్‌వద్ద ఇటీవల రెండు ప్రమాదాలుకూడా జరిగాయి.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

చేజర్ల ,మార్చి30ప్రభాతవార్త: మండలంలో ని పలు గ్రామాల్లో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఉదయం పూజాదికార్యక్రమాలను నిర్వహించి పానకం, వడపప్పు ప్రసాదాలుగా పంపిణీ చేశారు.ఆలయంలో పూజలు నిర్వహించారు . నెలరోజులపాటు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించనుండడంతో గురువారం అన్ని ఆలయాల్లోను ప్రత్యేక పూజలు నిర్వహించారు .

# అత్యంత వైభవంగా సాగిన బాబా గంధ మహోత్సవం



**కావలి, మార్చి 30 ప్రభాతవార్త** శ్రీరామ నవమిని పురస్కరించుకొని కావలి పట్టణంలో బాబా గంధ మహోత్సవం అత్యంత వైభవంగా, కనులవిందుగా సాగింది. కావలి విష్ణాలయం వీధిలో నివసిస్తున్న వైసిపి నేత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షేక్ షాహుల్ హమీద్ నివాసం నుంచి గురువారం రాత్రి జాతీయ రహదారి మీదుగా రామమూర్తిపేటలోని షిర్డీ సాయిబాబా ఆలయానికి ఊరేగింపుగా గంధ మహోత్సవం నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముస్లింల సంప్రదాయ పద్ధతిలో గంధాన్ని తలపై పెట్టుకొని ఉత్సవంలో పాల్గొన్నారు. శ్రీరామ నవమి పర్వదినం రోజున షిర్డీ సాయిబాబా ఆలయాల్లో గంధ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఈ గంధ మహోత్సవం మేళతాళాల, బాణాసంచా శబ్దాల మధ్య సాగింది. ఈ ఉత్సవంలో హిందువులు, ముస్లింలు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో ఎమ్మెల్యేతో పాటు వైసిపి నాయకులు శ్రీనిధి లాండ్ డెవలపర్స్ చైర్మన్ వేముల చెన్నకేశవులనాయుడు, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, కుందుర్తి కామయ్య, నల్లూరి వెంకట రమేష్, మండలి కృష్ణారావు, నాగాచారి, బాబా ఆలయ భక్తులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం

**కావలి రూరల్, మార్చి 30 ప్రభాతవార్త** ప్రజల సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం జరిగిందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. సమస్యలు తెలియజేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోమని గడగడపకు మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. తుమ్మలపెంట గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యేకి హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల వైసిపి నాయకులు కొమరి రాజు, నాగనగారి శ్రీనివాసులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీచర్స్ కాలనీ సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**కావలి, మార్చి 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని టీచర్స్ కాలనీ సిసి రోడ్డు పనులను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గురువారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్, సంబంధిత శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కావలి పట్టణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. పట్టణంలో వివిధ వార్డుల్లో నెలకొని వున్న సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అధికారుల చేత పనులు చేయిస్తున్నామన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కుందుర్తి కామయ్య తదితరులు పాల్గొన్నారు.













శబరి శ్రీరామక్షేత్రంలో శ్రీరామనవమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. కల్యాణమహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలు.... మంగళ వాయిద్యాలు..... అర్చకుల వేదమంత్రోచ్చరణమధ్య శ్రీసీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణం ఉభయకర్తలుగా సూరా శ్రీనివాసులురెడ్డి,ప్రదీప జడ్‌పిటిసి మెంబర్ దంపతులు వ్యవహారించగా కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకొని ఈ కల్యాణం నిర్వహించారు. శ్రీసీతారాములను వదువు వరులుగా కళ్యాణ వేదికపైన ఉంచి వేడుకగా ఈ కళ్యాణం నిర్వహించారు.కళ్యాణం సమయంలో పానకం, వడపప్పు, పంపిణి చేశారు. మహిళలు పెద్ద ఎత్తున గ్రామస్తులు స్వామి వారి కళ్యాణం తిలకించి పరవశించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాలను మేళ్ళచెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు.



## వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు



**బిట్రగుంట, మార్చి 30 ప్రభాతవార్త** బోగోలు మండలంలో గురువారం వాడవాడలా శ్రీరామ నవమి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని రామాలయాలలో కళ్యాణాలు, అన్నదాన కార్యక్రమాల్ని చేపట్టారు. విశ్వనాధరావుపేటలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో జీర్ణోద్ధరణ పనులు అనంతరం మొట్ట మొదటి సారిగా నిర్వహించిన సీతారాముల కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**బోగోలులోని సాయిబాబా మందిరంలో...**

బోగోలులోని రాజ వీధిలో గల స్వర్గీయ అమరా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం శ్రీ సాయినాధునికి ప్రత్యేక అభిషేకాలు అనంతరం గంధ మహోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించారు. బోగోలు మాజీ సర్పంచ్ తూపిరి పెంచలయ్య దంపతులు గంధ మహోత్సవానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు. బోగోలు పురవీధుల్లో గంధ మహోత్సవ ఉత్సవాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమాలు స్వర్గీయ బచ్చు అమరా ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ డాక్టర్ ఆనందసాగర్ ఆధ్వర్యంలో సాయి సేవకులు పాల్గొన్నారు.

## మత్స్యకార గ్రామాల్లో నవమి వేడుకల్లో పసుపులేటి

**బిట్రగుంట, మార్చి 30 ప్రభాతవార్త** బోగోలు మండలం తీర ప్రాంతాలైన జువ్వలదిన్నె పంచాయతీలోని పాతబంగారుపాళెంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. మత్స్యకారులంతా ఐక్యంగా వుండి సీతారాముల కళ్యాణానికి తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. అనంతరం తన స్వగ్రామమైన చెంచు లక్ష్మీపురంలో సొంత నిధులతో నిర్మించిన రామాలయంలో సుధాకర్‌రావు దంపతులు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**కోవూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న సహకార పరపతి సంఘంలో గురువారం సొసైటీ పాలకవర్గం రెడ్‌క్రాస్, సుభాష్‌సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం పూర్తిగా విజయవంతమైంది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, మాట్లాడుతూ రక్తదానం చేయడమనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని, ప్రస్తుతం సమాజంలో యువత చెడు అలవాట్లకు లోను కాకుండా ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేస్తే శరీరం బలహీన పడిపోతుందనే అపోహ ఉందని, అది సరి కాదన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు అర్హులన్నారు. ఇటీవల కాలంలో రోడునడ ప్రమాదం జరిగినప్పుడు సరైన రక్తం అందుబాటులో లేక అనేకమంది బాధితులు ఇబ్బందులు పడిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యువత ఇటువంటి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి సీఈవో గోవర్ధన్‌రెడ్డి, సుభాష్ సేవా సంఘం అధ్యక్షులు సురేష్‌రెడ్డి ఉప ఎంపీపీ నరసింహులురెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి , సొసైటీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 70 యేనిట్ల రక్తాన్ని రెడ్‌క్రాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలోసొసైటీ డైరెక్టర్ ఏ. ప్రసాద్, జి. జనార్ధన్, గ్రామ సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది డి. భాస్కర్‌రావు, ఏ. సాయిరామ్, డి. శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి, ఝాన్సీ, మల్లికార్జున్‌లు ఉన్నారు.

## వైభవంగ శ్రీరామనవమి వేడుకలు



**జలదంకి, మార్చి30, ప్రభాతవార్త:** జలదంకి మండలంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈసందర్భంగ ఆయాగ్రామాలలోనిఆలయాలను సుందరంగ ముస్తాబుచేసి విద్యుదీ పాలకంకరణ, చలువపందెళ్ళతో తీర్చిదిద్దారు. ఉదయంనుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు చేసి పూజారులు తీర్ధప్రసాదాలు అందజేశారు. వడపప్పు, పానకం పంచి పెట్టారు. రాత్రివేశ నిర్వహించిన సాంస్కృతికి కార్యక్రమాలు ఆలరించాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లుచేశారు. కొన్ని గ్రామాలలో మూడురోజులపాటు ఈవేడుకలు నిర్వహించనుండగ మరికొన్ని గ్రామాలలో ఇక్కరోజుతోనే ముగిస్తున్నారు.

**కమనీయంగ రాములోరి కళ్యాణం:** మండల పరిధిలోని కమ్మవారిపాళెం, బ్రాహ్మణక్రాక గ్రామాలలో శ్రీరామనవమి వేడుకల మొదటిరోజునే శీతారాముల కళ్యాణమహోత్సవం కమనీయంగ సాగింది. స్వామి అమ్మవార్ల విగ్రహాలను సుందరంగ అలంకరింపజేసి కళ్యాణవేదికపై వుంచారు. సాంప్రదాయబద్ధంగ ఈఘట్లాన్ని కన్నులకుకట్టినట్లు ఆలయ పూజారులు వివరిస్తుంటే భక్తజనం తన్మయత్నంలో మునిగిపోయారు. ముఖ్యంగా మాంగల్యధారణ తంతును కనులారాచూచి తరించారు. జైశ్రీరామ్‌అంటు భక్తులు ఆప్రాంతాన్ని మారుమ్రోగించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్లారు. చల్లంగ చూడాలస్వామి అంటూ వేడుకున్నా రు. కమ్మవారిపాళెంలో ఉభయక ర్తలుగ వింజం బసవయ్యానాయుడు కుమారులు చెంచుకృష్ణమోహన్, రమేష్‌చంద్ర, విష్ణుచైతన్య దంపతులు, సుధాక ర్, శ్రీనివా స్, మహేష్ దంపతులు వ్యవ హరించారు. స్వామి, అమ్మవార్లకు పట్టువస్రాలు తలంబ్రాలు సమర్పించారు. అలాగే బ్రాహ్మణక్రాకలో వేలమూరి నరోత్తమరెడ్డి దంపతులు ఉభయకర్తలుగ వ్యవహరించి పట్టువస్త్రాలు తలంబ్రాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అభివృద్ధి పథంలో పడుగుపాడు సొసైటీ



**కోవూరు, ఏప్రిల్ 30ప్రభాతవార్త** : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ రైతులు, ఖాతాదారులు , సహకార శాఖ అధికారుల సలహాలు, సూచనలతో అభివృద్ధి పథంలో పయనిస్తుందని సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సహకార సొసైటీ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీ 1921 సంవత్సరంలో రిజిస్టర్ అయిందన్నారు. ప్రస్తుతం ఈ సొసైటీ 16,639 సభ్యులు, 1820 మంది క్రియాశీలక సభ్యులతో బలోపేతంగా ఉందన్నారు. 2022న23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు 380 మంది రైతులకు 3.10 కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్‌టీవో కింద 145 మంది రైతులకు 9.82 కోట్లు, 12 మంది రైతులకు దీర్ఘకాలిక రుణాల కింద 9.20 కోట్లు, ఎస్ఎల్‌టీ కింద 16 మంది రైతులకు 1.90 కోట్లు, గృహ రుణాల కింద ఇప్పటివరకు 5 మంది 30 లక్షల మేర రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తాన్ని కోటి రూపాయలు పెంచేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. సహకార శాఖలో ఏర్పాటు చేసిన బ్యాంకులో 225 మంది ఖాతాదారులకు 3.68 కోట్ల మేర బంగారుపై రుణాలు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమ బ్యాంకులో లాకర్ సదుపాయం కూడా ఏర్పాటు చేసిన ఉందని, దీనిని ఖాతాదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వాణిజ్య బ్యాంకుల కంటే తమ బ్యాంకులో తక్కువ వడ్డీపై రుణ సదుపాయం అందిస్తున్నామన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. త్వరలో ఇనమడుగు గ్రామంలోని సొసైటీ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశామని, త్వరలో ఈ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మీజీ సీడీసీ చైర్మనన సుబ్బారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్ నరసింహులురెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఏ. ప్రసాద్, జి. జనార్ధన్, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు వస్తుంటేనే టీడీపీకి ఎన్టీఆర్ గుర్తుకు వస్తారు



**కోవూరు,) ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా అప్పటి వరకు గుర్తుకు రాని దివంగత నేత ఎన్టీఆర్ పేరు తెలుగుదేశం పార్టీకి అప్పుడు గుర్తుకు వస్తుందని, వెంటనే భారతరత్న ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున ప్రకటనలు చేయడం వారికి పరిపాటిగా మారిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి ఎద్దేవా చేశారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో దివంగత నేత ఎన్టీఆర్ గురించి ఆయన మాటలు చెప్పారే తప్ప వైశ్రా హోటల్‌లో ఆయనపై చెప్పులు వేసి మానసికంగా , శారీరకంగా హత్య చేసిన విషయం కూడా ఈ సభలో చెప్పి ఉంటే బాగుండేది అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని లాక్కోవడమే తప్ప చంద్రబాబు సాదించింది ఏదీ లేదన్నారు. ఎన్నికలు అప్పుడు మానిఫెస్టో చెప్పడం గెలిచిన తర్వాత ఒక్కటి కూడా అమలు చేయకపోవడంలో చంద్రబాబు దిట్ట అన్నారు. కోవూరు టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి రాజకీయ అనుభవం లేక 1983లో ప్రసన్నకుమార్‌రెడ్డికి చంద్రబాబు నాయుడు బి-ఫారం ఇచ్చారని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. 1993వ సంవత్సరంలో శ్రీనివాసులురెడ్డి మరణా నంతరం అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బి-ఫారం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రసన్నకుమార్‌రెడ్డి అంటే ముఖ్యమంత్రికి ఇష్టం లేదనే విషయాన్ని దినేష్‌రెడ్డికి ముఖ్యమంత్రి ఏమైనా చెప్పారా అని ప్రశ్నించారు. ఇటీవల కలంలో కోవూరు నియో.కవర్గానికి కోట్లాది రూపాయల నిధులు ముఖ్యమంత్రి చేయించుకున్న ఘనత తమ శాసనసభ్యునికే దక్కిందన్నారు. అదేవిధంగా ఇటీవల ఒక వలంటీర్ కాన్పు అయి తర్వాత మృతిచెందితే ఆ కుటుంబానికి ముఖ్యమంత్రితో మాట్లాడి 5 లక్షల మేర సీఎం సహాయనిధిని మంజూరు చేయించిన ఘనత తమ ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. కరోనా సమయంలో సైతం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరించిన ఏకైక నాయకుడు ప్రసన్న అన్నారు. ఇప్పటికైనా కొన్ని యూట్యూబ్ చానెల్స్ చంద్రబాబు మైండ్ గేమ్‌లో పడి తమ ఇష్టానుసారంగా రాయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో ఉచిత విద్యుత్ ఇస్తానంటే చంద్రబాబునాయుడు ఆ తీగల్లో కరెంటు ఉండదని, గుడ్డలు ఆరేసుకునేందుకే ఉపయోగపడుతుందని ఎద్దేవా చేశారు. అనంతరం అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ఇస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 9 గంటల పాటు పగటి పూటనే రైతులకు అందిస్తున్నారన్నారు. డ్రోన్‌లు కూడా రైతులకు అవసరమైతే వారు ఎంపిక చేసుకున్న కంపెనీకి 40 శాతం సబినసడీతో వాటిని అందజేసేలా ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందించారన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నల్లపరెడ్ల కుటుంబంపై ఉన్న అభిమానంతో నెల్లూరు బ్యారేజీకి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు పెట్టడమే కాకుండా అసెంబ్లీపై తీర్మానం చేయడం పట్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ గ్రామ సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు అన్నదానం



**కావలి రూరల్, మార్చి 30 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం ఉండింగం వారి బజారుకు చెందిన స్వర్గీయ మనుబోలు సుబ్బరాయుడు జ్ఞాపకార్థం ఆయన సతీమణి సుభాషిణి, కుమార్తె తేజస్విని, కుమారుడు లోకేష్‌లు గురువారం కావలి సమీపంలోని బుడమగుంట గిరిజన కాలనీలో వంద మంది పైగా గిరిజనులకు చికెన్ బిర్యానీ అందజేసి ఆకలితీర్చారు. ఈ సందర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ దాత సుభాషిణి భర్త సుబ్బరాయుడు జ్ఞాపకార్థం పేదల ఆకలితీర్చడం గొప్ప విషయమన్నారు. సుబ్బరాయుడు మరణం ఆ కుటుంబానికి ఎంతో బాధను మిగిల్చిందని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి సుబ్బరాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు శ్రీనాథ్, శ్రీకాంత్, కిరణ్, మణి, వరమ్మ, పద్మలు పాల్గొని పేదలకు అన్నదానం చేశారు.

## పెనాల్టిలేని ఇంటిపన్ను చెల్లింపు చివరితేది ఈనెల 31 వరకే



**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ప్రజలు పెనాల్టిలేని ఇంటిపన్ను చెల్లించాలని కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఈ అవకాశం ఈనెల 31 వరకు మాత్రమే ఉం టుందని ఆయన పేర్కున్నారు. ప్రభుత్వం మంచి సదావాకాశాన్ని ఇచ్చిందని ఆయన చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం ఇంటిపన్ను ఇప్పటి వరకు 70 శాతం చెల్లించడం జరిగిందని ఆయన వివరించా రు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వైసిపి నాయకులు కత్తి శేషయ్య మృతి



**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త** వైసిపి నాయకులు, బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని పద్మావతి కళ్యాణమండపం అధినేత కత్తిశేషయ్య గురువారం వేకోజామున పరమపదించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాదపడుతున్నారు. ఆయన నాగామాంబాపురంలో వైసిపి పార్టీ నాయకుడుగా ఆ పార్టీలో కీలకంగా ఉన్నారు. ఆయన మృతి విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఫోన్ ద్వారా ఆయన కుమారుడు మహేష్‌ని కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, బాలశంకర్‌రెడ్డి, పలువురు ప్రముఖులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కొండాపురంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**కొండాపురం, మార్చి 30 ప్రభాతవార్త** కొండాపురంలోని అన్ని గ్రామాలలో వెలసి వున్న రాముల వారి ఆలయాలలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొండాపురంలోని రాముల వారి దేవాలయంలో భక్తులు వేల సంఖ్యలో పాల్గొని సీతారాముల వారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అన్నదానంలో పాల్గొన్నారు.

## పోలీసులకు పిర్యాదు

**వలేటివారిపాలెం మార్చి 30, ప్రభాతవార్త** నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామనివాసి ఆవులూరి వెంకటయ్య కుమారుడు నాగేశ్వరరావుకు సంబందించిన ఖాళీ బ్యాంకు చెక్కులు, మరియు స్థలానికి సంబందించిన దస్తావేజులు అమ్మనబ్రోలు నుంచి రైలులో హైదరాబాదుకి ప్రయాణిస్తుండగా మార్గమద్యంలో కనిపించకుండా పోయాయని నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు పిర్యాదుచేసినట్లు ఆయన తెలిపారు. ఆచూకి తెలిసిన వారు 95530 79722 అను ఫోన్ నంబరుకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు. ఇందుకు తగిన బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు.

## సెంటర్ లైటింగ్‌కి మరమ్మత్తులు



బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెంలోని వైఎస్ఆర్ బొమ్మ వద్ద వున్న సెంట్రల్‌లైటింగ్‌కి మరమ్మత్తులు చేశారు. గత కొంతకాలంగా ఈ లైట్లు వెలగకుండా వచ్చాయి. ఈ విషయం కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించారు. వెంటనే స్పందించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ఆదేశానుసారం కమీషనర్ చంద్రాశేఖర్‌రెడ్డి టెక్నిషయన్లను పిలిపించి లైట్లు మరమ్మత్తులు చేసి వెలిగించారు.

## వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు



**వింజమూరు ,మార్చి30ప్రభాతవార్త:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం వింజమూరు మండలంలో అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను సీతారాముల కళ్యాణమహోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు .ప్రధానంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో బుధవారం రాత్రి నుండే రామాలయాలకు విద్యుత్ అలంకరణ , ఆలయాన్ని వివిధరకాల తోరణాలతో అలంకరించి చలువపందిళ్ళను వేసి ఉత్సవాలకు ఆలయాలను ముస్తాబు చేశారు. గురువారం వేకువజామునుండే భక్తులు ఆలయాల ముంగిటిలో కొలువుదీరారు. ఒంటిమిట్ట, భద్రాచలంలో జరుగుతున్న కళ్యాణానికి అనుగుణంగా స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిపారవశ్యంతో తరించిపోయారు. పలుచోట్ల పానకాలు, తీర్థప్రసాదాలను విరివిగా పంచిపెట్టారు.

## రామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు



**కావలి, మార్చి 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఉత్తరంపేట, దక్షిణంపేట రామాలయాలతో పాటు వివిధ ఆలయాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో శ్రీరామ నవమి పందిళ్లు వేసి పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి, బాబా ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



**కలువాయి మార్చి 30 ప్రభాతవార్త** కలువాయిలోని పడమటి వీధిలో ఉండే వాల్మీకి శ్రీరామ మందిరం నందు గురువారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు గుజ్జుల వెంకటేశ్వర్లు కమీటి సభ్యుల ఆదర్వ్యంలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లకు విశేష అలంకరణ నిర్వహించారు. ఉభయకర్తలు కొలపర్తి సురేష్ , రజిని ,కొలపర్తి హనుమాజీరావు, దనమ్మ, అమర్తలూరు వెంకటేశ్వర్లు, శైలజా, కొలపర్తి సురేంద్రబాబు, సుభాషిణి దంపతులు వారి ఇంటి నుండి స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు కళ్యాణ వేదిక వద్దకు తీసుకొని వచ్చారు. అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా వేకోజామున స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. నూతన ప్రస్తాదారణ అష్టోత్తర పూజా కార్యక్రమాలతోపాటు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో భక్తులు కళ్యాణం తలికించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఆలయం నందు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**రాజా స్ట్రీట్ నందు** కలువాయిలోని రాజా స్ట్రీట్ నందు ప్రతి ఏడాది శ్రీరామనవమి మహోత్సవాలలో భాగంగా గురువారంశ్రీరామనవమి పురస్కరించుకొని కళ్యాణ మహోత్సవాన్ని యువకుల ఆద్వర్యంలో కనున్నల పండుగగా నిర్వహించారు. అనంతరం కల్యాణం తిలకించేందుకు వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకొనిమొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## వేడుకగా శ్రీరామనవమి వేడుకలు



**కందుకూరు,మార్చి30,ప్రభాతవార్త** కందుకూరు లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి .భక్తులతో రామాలయాలు కిటకిటలాడాయి. వడపప్పు,పానకం,దేవాలయాల్లో భక్తులకు పం పిణీ చేశారు.కందుకూరు పట్టణంలో పలురా మాలయాల్లో శ్రీరామనవమి పండుగను పురస్క రించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు.

**ఎమ్మెల్యే ఆధ్వర్యంలో....**శాసనసభ్యుడు మాను గుంట మహీధర్‌రెడ్డి నియోజకవర్గంలో పలుచోట్ల శ్రీరామ నవమి వేడుకలకు హాజరైయ్యా రు.పట్టణంలోని శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఉలవపాడు మండలంకె.రాజుపాలెం గ్రామంలోని సాయిబాబా గుడిలో జరిగిన శ్రీరామనవమి కళ్యాణోత్స వంలో పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇంటూరి..** కందుకూరు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో టిడిపి ఇన్‌చార్జి ఇంటూరినాగేశ్వరరావు పాల్గొన్నారు.ఆయన తొలుత టిడిపి కార్యా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దూబగుంట,కోవూరు,పంటావారిపాలెం,ఉలవపాడు మండలం లోని చాకిచర్ల,పెద్దపట్టపుపాలెం రామాలయాల్లో ప్రత్యేక పూజలుచేశారు.

## వైభవంగా సీతారామకళ్యాణం





**కోవూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం కోవూరులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రుత్వికులు , శ్రీకాంత్‌స్వామి స్వామి నాగరాజాచార్యులు సీతారాముల కళ్యాణం కనులారా చూసిన , చెవులారా విన్న ముక్తి కలుగుతుందని పేర్కొన్నారు. పితృవాక్య పరిపాలకుడు, ఆడిన మాట జవదాటని గుణవంతుడు శ్రీరాముడేనన్నారు.

ఇక్ష్వాకుల వంశకీర్తిని ఇనుమడింప చేసిన శ్రీరామచంద్రుడు లోక ప్రసిద్ది పొందాడన్నారు. అనంతరం కళ్యాణ కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోర్చన మధ్య కన్నుల పండుగగా సా గింది. అంతకముందు ఆలయంలో స్వామి వారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు పసుపు, కుంకుమ, తలంబ్రాల బియ్యం , గాజులు కానుకగా అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఊహించని స్థాయిలో భక్తులు హాజరయ్యా స్వామి వారికి ప్రత్యేక కానుకలను అందచేశారు. ఈకార్యక్రమంలోరుత్వికులు జయప్రకాష్‌స్వామి, సుబ్బయ్యస్వామిత్రీ తదితరులు సందర్భంగా కళ్యాణ కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఊహించని స్థాయిలోభక్తులు హాజరయ్యారు.

## వైభవంగా కోదండరాముని ధ్వజారోహణం



**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరామస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది.ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు అర్చకులు ధ్వజపటం ఎగురవేశారు.

శ్రీరామనవమి పర్వదినం దానికి తోడు సీతాసమేతుడైన కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం కార్యక్రమం కావడంతో భక్తులు విశేషంగా తరలివచ్చారు. సంతానలేని దంపతులు,వివాహం కానివారు.

అనారోగ్యవంతులు కొడిముందకోసం బారులు తీరా రు.ధ్వజా రోహణం అనంతరం అర్చకులు కొడిముద్దను ప్రసాదంగా అందజేశారు.కార్యక్రమం అనంతరం తిరిచి ఉత్సవం వైభవంగా నిర్వహించారు.దొడ్ల వారి కుటుంబీకులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజా కార్యక్ర మాలు నిర్వహించారు.కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి పర్యవేక్షించారు.



## అధర్మాన్ని అణచి వేయడానికి కంకణ బద్ధులై ఉండాలి



**నెల్లూరు మార్చి 30, ప్రభాతవార్త-వైద్యం** శ్రీరామచంద్రుల వారి స్ఫూర్తితో అధర్మాన్ని అణచి వేయడానికి ప్రతి ఒక్కరు ఎల్లవేళలా కంకణ బద్ధులై ఉండాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో ఎంజీమాల్ ఎదురుగా ఉన్న వేమాలశెట్టి బావి వద్ద ఉన్న శబరి శ్రీరామ క్షేత్రం ఆధ్వర్యంలో జరుగుతున్న సీతారాముల కళ్యాణోత్సవంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లోని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాములు కళ్యాణోత్సవానికి వీక్షించడానికి పెద్దసంఖ్యలో భక్తులు వచ్చారని, అంతమంది వచ్చినా వారి కోసం ఎంతో చక్కగా సౌకర్యాలను ఏర్పాటు చేసిన కార్యనిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేశారు. శ్రీరాములు వారు కారణజన్ములని, ధర్మాన్ని అధర్మాన్ని కమ్మేస్తున్న సమయంలో అధర్మపాలన జరుగుతున్న సమయంలో ధర్మస్థాపన కోసం ఉద్భవించిన భగవంతుడు శ్రీరాముడన్నారు. ఆ భగవంతుడు కళ్యాణంలో తాను పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్ని నిచ్చిందన్నారు. ఈ కళ్యాణంలో మేకల.నరేంద్రరెడ్డి, కనపర్తి.గంగాధర్, రమేష్‌చౌదరి, శ్రీనాథ్, మిర్చి.రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామదండు శోభాయాత్ర



**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త** శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ భక్తబృందం ఆద్వర్యంలో బుచ్చినగర పురవీధులలో మోటార్‌బైకు ర్యాలీ (శోభాయాత్ర) నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సంఘ చాలక్ బాలు సుబ్బారావు మాట్లాడుతు పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడు యావత్ సమాజానికి ఆరాధ్యదైవం," రామో విగ్రహవాన్ ధర్మః " అంటే మొత్తం ధర్మాన్ని అంతా మూసపోస్తే రాముడు తయారవుతాడని మన పురాణాలు చెబుతున్నాయని చెప్పారు. భారతదేశం ప్రపంచానికంతా మార్గదర్శకం కావాలనే ఉద్దేశంతో ఈ సంకల్పయాత్ర నెరవేరాలని కాషాయ జెండాలతో బుచ్చి పురవీదులలో జై శ్రీరామ్ అంటు శోభయాత్ర నిర్వహించడం జరిగింది.శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రారంభం అయిన శోభాయాత్ర పురవీదులలో ఎంతో వేడుగా జరిగింది.

## 'కుంటి కులాసం' అన్న మాటల్ని మాజీ మంత్రి అనిల్ వెనక్కి తీసుకోవాలి



**కావలి, మార్చి 30 ప్రభాతవార్త** మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ నోరు అదుపులో పెట్టుకోకుండా వికలాంగత్వాన్ని అవమానపరుస్తూ కుంటి కులాసం అన్న మాటల్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే తగిన బుద్ది చెప్పాల్సి వస్తుందని అఖిల భారత వికలాంగ హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి వికలాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు ఖబడ్దార్ అంటూ హెచ్చరికలు చేశారు. మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యల్ని నిరసిస్తూ గురువారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో మండవ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వికలాంగులంటూ దూషించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నరనరాల్లో మీ అధినేత స్వభావమైన రౌడీయిజమా అని ఆయన ప్రశ్నించారు. దోపిడీలు, కబ్జాలు, బెట్టింగ్‌లు చేసినంత ఈజీగా కుంటోడు అన్న మాటలు మాట్లాడటం దుర్మార్గమన్నారు. ఒకప్పుడు నేదురుమల్లి రాజ్యలక్ష్మి కుంటోడు అని మాట్లాడినందుకు వికలాంగులు ఓడించారన్న విషయం మాజీ మంత్రి అనిల్ గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. ఒక విద్యావంతుడుగా, ఎమ్మెల్యేగా, మాజీ మంత్రిగా ఏమి ఒరగబెట్టావని ఆయన విమర్శించారు. వికలత్వం పదంతో దూషించాలా మరే పదాలు రాన్నట్లు మనస్థిమితం తప్పి మాజీ మంత్రి మాట్లాడుతున్నాడని మండవ తెలిపారు. ఈ అనిల్‌కుమార్ యాదవ్ తొడలు మాత్రమే కొడుతుంటాడని తాము ఆగ్రహిస్తే ఓడిపోతావని హెచ్చరికలు చేశారు. ఆయన వెంట పలువురు పాల్గొని మాట్లాడారు.

## అన్నపూర్ణ మార్కెట్ శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, మార్చి 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని అన్నపూర్ణ వస్త్ర మార్కెట్‌లో గురువారం జరిగిన శ్రీరామ నవమి పూజలు, వేడుకల్లో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అమరా సోదరులు, వస్త్ర వ్యాపారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. శ్రీరామ నవమి పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను దుశ్శాలువతో సత్కరించి వేద పండితులు ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట పాల్గొన్న శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, అయ్యవారు కృష్ణారెడ్డిలను కూడా వ్యాపారస్తులు సత్కరించారు. ప్రముఖ హోమియో వైద్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వింతా కృష్ణారెడ్డిని సత్కరించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపారస్తులు, పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

## 8730మందికి రూ.6.66కోట్ల నిధుల విడుదల

**వలేటివారిపాలెం మార్చి 30, ప్రభాతవార్త** వలేటివారిపాలెం మండలంలోని 8730 మంది పొదుపు మహిళలకు ఆసరా పధకంలో బాగంగా మూడో విడతగా రూ.6.66కోట్లు నిధులకు సంబందించిన చెక్కులను స్దానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా శుకృవారం పంపిణీ చేయనున్నట్లు వైసీపీ నేతలు పరిటాల వీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు తెలిపారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముం దు తాను అధికారంలోకి వస్తే స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజి నిల్వ బాకీని 4 విడతలుగా అందచేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ నేపద్యంలో మండలానికి చెందిన సభ్యులకు ఆనాటికి రూ.26.64కోట్ల బాకీ నిల్వ ఉన్నట్లు చెప్పారు.ఇందులో బాగంగా ఆనాటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్ హామీ మేరకు ఆయన అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికే 2 విడతలుగా రూ.13.32కోట్లు నిధులు చెల్లించి హామీ అమలు చేశారన్నారు.తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్దానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా మూడో విడత చెల్లించాల్సిన రూ.6.66కోట్లు నిధులకు సంబందించిన చెక్కులను అక్కచెల్లెమ్మలకు అందచేయనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమం మధ్యాహ్నం 3గం॥కు వలేటివారిపాలెం మండల కాంప్లెక్స్‌లో ఎంపీడీవో రఫీక్‌అహ్మద్ అధ్యక్షతన జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా సర్పంచ్‌లకు,ఎంపీటీసీలకు,పార్టీ అభిమానులకు,వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులకు,పార్టీ కార్యకర్తలు కు,అభి మానులకు,ప్రజలకు,స్వయం సహాయక సంఘాల సభ్యులకు వీరాస్వామి, వెంకటేశ్వర్లు విజ్ఞప్తిచేశారు.

## వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు



**ఉలవపాడు, మార్చి30, ప్రభాతవార్త** శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని వాడవాడలా శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కె.రాజుపాలెం గ్రామంలోని రత్నసాయి మందిరంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలకు కందుకూరు శాసనసభ్యులు మానుగుంటు మహీధర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా అనం తరం సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.అదేవిధంగా మండలపరిధిలోని చాకిచెర్ల,పెద్దపట్టపుపాలెం,రెడ్డిపాలెం, శ్రీశ్రీనగర్,ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలకు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## సురేష్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు మార్చి 30 ప్రభాతవార్త** రక్తదాన ఉద్యమానికి బాటలు వేయడమే కాకుండా ఇప్పటి వరకు 77 సార్లు రక్తదానం చేసిన సుభాష్ సేవా సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి సురేష్‌రెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు నిరంజన్‌బాబురెడ్డి కొనియాడారు.కోవూరులోని పడుగుపాడు సొసైటీ ఆద్వర్యంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డిని శాలువాలు కప్పి సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ ఆర్ మల్లికార్జునరెడ్డి,మాజీ సిడిసి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఎన్‌పోర్స్ మెంట్ డిప్యూటి తహసిల్దారు కృష్ణ ప్రసాద్,సొసైటీ సిఇఒ గోవర్ధన్‌రెడ్డి,డైరక్టర్లు ఎ ప్రసాద్,జి జనార్ధన్,మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్,సొసైటీ సిబ్బంది వున్నారు.

## ఆత్మకూరులో రెడ్‌క్రాస్ ఉన్నట్టా లేనట్టా

**ఆత్మకూరు,మార్చి30ప్రభాతవార్త:** ఆత్మకూరు రెడ్‌క్రాస్ సంస్థకు ఎంతో ఉన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహించి మంచి మన్ననలు పొందిన చరిత్ర గతంలో ఉంది. కానీ ప్రస్తుత పరిస్థితి ఆత్మకూరులో రెడ్‌క్రాస్ అనే పేరు వినిపించకపోవడం , ఎటువంటి కార్యక్రమాలు కల్పించకపోవడంతో ప్రజల్లో , రెడ్ క్రా సభ్యుల్లో ఆత్మకూరులో రెడ్‌క్రాస్ ఉందా లేదా అనే అనుమానానికి తావిస్తోంది. సుమారు 10సంవత్సరాల క్రితం ఆత్మకూరులో అప్పటి ఆర్‌డిఒ అధ్యక్షతన కార్యదర్శి, ట్రెజరర్ మిగిలిన సభ్యులు మొత్తం 10మందితో ఓ కార్యవర్గం ఏర్పాటు చేసి రెడ్‌క్రాస్ నిర్వహణకు సిద్ధమయ్యారు. పదేళ్ళు అవుతున్నా తిరిగికార్యవర్గం ఏర్పాటు చేయడంలో కానీ, కార్యక్రమాలను నిర్వహణ తీరుతెన్నుల గురించి కానీ, ఆర్థిక లావాదేవీలు గురించి కానీ కార్యవర్గ సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయడం, ప్రజలకు తెలియపరచడం లేకపోవడంతో ఆత్మకూరులో రెడ్‌క్రాస్ సంస్థ ఉందా లేదా అని ఒక అపోహ ప్రజల్లో నెలకొంది. కార్యవర్గం ఏర్పడిన తర్వాత కార్యవర్గసభ్యులు జీవితకాలం సభ్యులతో కలసి ప్రతి ఆరునెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి ఆ ఆరు నెలల్లో చేపట్టిన కార్యక్రమాలగురించి సమీక్షించాలి స్సన ఆనవాయితీ ఉన్నా ఆ దిశగా ప్రస్తుత కార్యవర్గం చేయకపోవడం శోచనీయం . స్థానికంగా ఎవరైనా చనిపోయినప్పుడు వారికి ఉపయోగపడే విధంగా దాతలు అందించిన శవపేటికను కూడా మూలనపడేశారంటే ప్రస్తుత కార్యవర్గం పనితీరు నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది.గతంలో రక్తనిల్వలపై ప్రత్యేక శ్రద్ధవహించి రక్తపు నిల్వలు ఎక్కువగా ఉండి అత్యవసర సమయాల్లో ఆరక్తం ఉపయోగపడే విధంగా నిర్వహణ ఉండేది. బ్లడ్‌స్టోరేజ్ నిర్వహణ ఏవిధంగా ఉందంటే నెల్లూరువాళ్ళు కూడా ఆత్మకూరులో బ్లడ్‌కోసం వచ్చే స్థాయిలో ఉండేది. కానీ ప్రస్తుతం ఉన్నామంటే ఉన్నాం అని పిలిచే విధంగా కార్యవర్గం ఉంటుందని ప్రజలు కామెంట్స్ చేస్తున్నారు.అప్పటి శాసనసభ్యులు బొల్లినేని కృష్ణయ్యనాయుడు సొంతంగా ఉచితంగా అందించిన రక్త నిల్వలు యంత్రాలు సైతం అన్యాక్రాంత మయ్యాయి.ప్రస్తుతం రెడ్‌క్రాస్ కార్యాలయ పరిస్థితి కార్యాలయంలో ఎవరో ఒకరు కొంత సేపు ఖాళీగా కూర్చొని ఇళ్ళకు పోవడమే తప్ప రెడ్‌క్రాస్ కమిటీ నిర్వహణపై ఎటువంటి కార్యాచరణ చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఆత్మకూరు కార్యవర్గం ఏర్పాటు చేసిన తర్వాత నెల్లూరులో ఇప్పటికి రెండుసార్లు నూతన కార్యవర్గాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , సంబంధిత అధికారులు ఆత్మకూరు రెడ్‌క్రాస్‌పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## శ్రీరామ నామ సంకీర్తనలతో మారు మ్రోగిన పురవీదులు



**కలువాయి మార్చి 30 ప్రభాతవార్త** శ్రీరామ...జైరామ....జైజైరామ.... జగదభిరామ.... అంటు జై శ్రీరామ్ నామ సంకీర్తనలతో కలువాయి గ్రామ పురవీధులు మారు మ్రోగాయి.శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం కలువాయి హిందు ధర్మ పరిరక్షణ సమితి ఆద్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించారు.వేకోజామున బజారు వీధిలోని రామమందిరం నందు పూజలు నిర్వహించి గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించారు.

శ్రీరామ నవమి విశిష్టతను హిందుధర్మం,సాంప్రదాయాలు తదితర అంశాల గురించి భక్తులు తెలియజేశారు. అనంతరం జజారు వీధులోని శ్రీరామ మందిరం నందు పూజలు నిర్వహించి గ్రామ స్తులకు ప్రసాదాలు అందజేశారు.

గ్రామంలోని ప్రధాన వీదులు గుండా హనుమాన్ ,వాల్మికీ రామాల యం,అంకమ్మ,పోలేరమ్మ శ్రీచెన్నకేశవస్వామి, శ్రీకలువాయమ్మ దేవస్దానాలు దర్శించుకుంటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. రామనామమే సర్వభయ నివారణి అని ధర్మోత్తముడైన శ్రీరామచంద్రప్రభువు ప్రపంచానికి ఆదర్శ ప్రాయుడని ఈ సందర్బంగా పలువురు కొనియాడారు.ఈకార్యక్రమంలో సమితి సభ్యులు లలితా పరాయణ సమితి సభ్యులు వాసవి క్లబ్‌సభ్యులు అదిక సంఖ్య రామ భక్తులు పాల్గొన్నారు.